# ★రతిరాజు★

★శ్రీమతి పి. సత్యవతి★

అది మాఘమాసం. శివరాత్రి సమీపిస్తున్న రోజులు. నిర్మల నీలోదకాలతో కృష్ణానది తాపీగా ప్రవహిస్తోన్నది, దానిపక్కన పెద్ద మేడ.

మేడపైనవున్న గది గుమ్మంలోనుంచి రాధ ఒకసారి కృష్ణానదికేసి పారజూసింది. గుమ్మం దగ్గర ఎంతోసేపు వుండలేదు. వెంటనే పక్క కిటికీ దగ్గరకుపోయి పక్క సందులోవున్న శివాలయానికి ప్రజలు తండోపతండాలుగా పురాణకాలక్షేపం కోసం పోవడం చూసింది ఆ ప్రజల్ని చూసేటప్పటికి తాను ఆలస్యంచేస్తున్నట్టు తోచి ఎదటవున్న నిలువుటద్దం ముందు ఒక్కమాటు పోయి ముస్తాబుప్రారంభించింది. తలంటుపోసుకోబోతూ తీసిన లోలాకులు మళ్ళీ పెట్టుకుంది. వాలుజడవేసి మెడమీదికి ఫేషనుగా బర్మాముడి వేసింది. నల్లటి సిల్కు జరీచీర దానిమీదకు కెంపురంగు సేటముబోళి వేసుకుని తనెలావున్నానో అని అద్దంలోంచి ఒక్కసారి చూసింది. తనసోయగానికి తనే ముగ్ధురాలైంది.

రాధవయస్సు ఇరవై ఇరవై అయిదుకు మధ్య వయస్సు—ఇంతట్లో "రాధా!" అన్న కేక విని ఆ కేక మెట్లమీంచి రావడంవల్ల మెట్లవేపు చూసి ఓయి-

"మళ్ళా రాధా—అయింది లే" నువ్వు త్వరగా కానియ్యి పోదాం నాపనిపూర్తి అంది.

"ఇందాకటి నుంచి ఎక్కడికి వెళ్ళావమ్మా కనపడలేదు అంది"

"ఎక్కడికి పోతాను— ఏట్లోకి శివరాత్రి ఎన్నిరోజులో లేదు. లెక్కపదిరోజులు. శివరాత్రి లోపుగానే ఈభాగం చెయ్యమంటున్నారు కదూ మరి?"

"ఎందుకంత క్షోభ పడతావమ్మా! పరిస్థితులు మారతాయి- ఇల్లాగే ఉంటాయా?"

"అయ్యో. పదిరోజులలోనా—మారడం"

"పదిరోజులు చాలవుటే పరిస్థితులు మారడానికి"

"ఔనులే ఈ పదిరోజులలో ఎల్లాగా మారుతాం. నిలవ నీడలేక మనంపడే అవస్త కుక్కలు కూడా పడవు"

"కుక్కలుకూడా పడవుగా చూద్దుగాని"

"ఏం?అంతధీమాగామాట్లాడుతున్నావు?ఇంతలోనే ఎవరైనా రాజాధిరాజు నిన్ను పెళ్ళిచేసుకుని అందలంమీద వుంచబోతున్నాడా?"

"ఎవరైనా ఒక రాజాధిరాజు అందలంమీద వుంచితేమాత్రం ఉంటానా? అరడజను మంది మహారాజులను నాయింటి బానిసలుగా ఉండేలా చేస్తాను—నా తడాకా"

"ఓసి నీగొంతెమ్మ కోరికలూ నీవూనూ నీకేం చెబుతావు—ఇళ్ళకోసం వూరంతా గాలించి, గాలించి నాకాళ్లు అరిగిపోతున్నాయి ఒకచోట రెండేగదులు ఒకరు ఇస్తామన్నారు; పదచూద్దాం వెళ్ళి—

"నేనురాను—నాకు పనుంది"

"ఈ ముస్తాబంతాఎక్కడికీ మళ్ళా! ఆపాపిష్టి ముండాకొడుకు పురాణానికేనా తయారయ్యావూ?"

"ఔను — ఏం వెళ్ళక అంటూ స్లిప్పర్సు వేసుకు బేగు తీసుకొని గబగబ మెట్లు దిగబోతుంది,

"ఆ రాతిగుండె వెధవ పురాణానికి ఎలా వెడుతున్నావే— మనకు ఇన్నిఇబ్బందులూ తెచ్చింది వాడేగా, వూళ్లో యింతమందివుండగా మనఇంటి

మీదనే వాడి దృష్టిపడ్డదికదటే- ఆ ఇద్దర్నీ ఇంట్లోంచి తరిమెయ్యమని- తరిమేసినదాకా నిద్దర పోనని శపథం పట్టాడుకదూ- పోనీలే ఆయనంటేమాత్రం ఎవరువింటారు. ఆయన చెప్పే వారూ- ఈ ఇంటివారు వినేవారూ?" ఆయనకు మాత్రం యౌవనంలేదూ? ఒక గడ్డంమాత్రం పెంచాడుగాని?—— ఆ గడ్డమే లేకుంటే ఎంత షోకిల్లాలాగా వుంటాడో? ఎంతమంది ఎన్ని చెప్పినా- ఏం వినగలడో చూద్దాం"

"వీడికదుపుడక, వీడట స్వాముల వారట. ప్రపంచాన్ని ఉద్ధరిస్తాడట. వాడి దొంగ వేషాలకు మనమేమి అడ్డుతగిలాము మనజోలి వాడి కెందుకూ?"

'ఇల్లాంటి సాములవార్లని వందమంది చూస్తే మాత్రం నే లొంగుతానా?

చూద్దాంకాని ఏం జరుగుతుందో—నాయౌవనం, నా అందం. నాకు అక్కరకు రాదంటావా? ఇంకనైనా వాడిని జయించటానికే? అంటూ మెట్లుదిగి వెళ్ళిపోతుంది.

అయ్యో రామచంద్రా; ఇంతలోకి దిగిందేం చెప్మా—తండ్రి నేచెప్పినమాటవినకండా కాలేజీలోపెట్టి మొగపిల్లలతో సమంగాచదివించడమే ఈ తిప్పలకు వచ్చాం. ఆయనకేం ఆయన వెళ్లిపోయారు. నాది ఖర్మ—పెళ్ళికి ఎవళ్ళువచ్చి అడిగినా నాకువద్దు అంటమె; ఏంచేస్తాం? పెద్దపెద్ద సంబంధాలు అన్నీ వదులుకుని ఈదరిద్ర హీనుడు ఎల్లావచ్చాడో దీనికి- ఇంతకీ నా ప్రారబ్ధం అంటూ ఏడుస్తుంది.

* * *

రాధతండ్రి సుబ్బారావుగారు వ్యాపారంలో బాగా సంపాదించాడు- ఇరవై ముప్పయి వేలు సంపాదించాడు. పిత్రార్జితం పొలాలుమీద. అయితే తనసంపాదన అయితే పదివేలు కళ్ళ చూస్తారు. అయితే యింటిస్థలం మద్రాసులో కొన్నాడేకాని కొన్న వారంలోజాల్లోనే అకస్మాత్తుగా చనిపోవటం ఆస్థలం మంచిదికాదని అది అమ్మివేయటంకూడా జరిగాయి. ప్రస్తుతం రాధకు, వెంకమాంబగారికి నిలవ నీడలేకుండా పోయింది. 'నా'అన్న యిల్లు వుంటేనేగాని రోజులు కడవవు. ఆయన వున్నప్పుడు పెద్దఇంట్లో వుంటె యిప్పుడు చిన్నచిన్న బాగాల్లో ఉండడం కూడా వాళ్ళకు కష్టంగానే వుంది. వెంకమాంబ అయినా అంత తెలివితేటలు కలదికాదు. ఏదో పూర్వకాలపు మనిషి- రాధ అన్నివ్యవహారాలు చూడాలి. సొంత పొలాలువున్న ఊళ్ళోవుంటే ఆసాములు డబ్బు తొరగాయిస్తారు కదా? ఈ వూరువాళ్లు రావలిసివచ్చింది. లేకపోతే మద్రాసులోనే ఉండెవారు. కాలేజీలో చదువుతూండే రోజాలలో రాధకు శంకర్రావుని చాలా ఎక్కువగా తెలుసు- లీలా శంకర్రావులు ప్రణయ సంబంధమైన కథలూ తర్వాత లీల ఎందుకో శంకర్రావుని వివాహం చేసుకోడానికి వప్పుకోకపోవడం, తర్వాత శంకర్రావు దీనస్థితిని చూచినప్పుడు తనకి ఎందుకో జాలీ ప్రేమా బాధా కలిగి శంకర్రావుని అప్పుడప్పుడు మాట్లాడించి తను అతన్నిగురించి ఎంత బతిమాలినా పిచ్చివానిలా తిరగడం. పోనీ తనని వివాహం చేసుకుని సుఖపడమని చెపితె అతనువప్పుకోక ఆఖరి ఆఖరికి మనిషి ఎక్కడికి వెళ్ళాడో తెలియక తలి తండ్రులు అవస్తపడడం అన్నిజరిగి ఆరేండ్లయినా యిప్పుడె జరిగినట్టుగా కళ్ళకు కనపడుతుంది. శంకర్రావు నిరాకరించాక తను ఎవర్నీ ప్రేమించలేకపోయింది. మొదటినుంచి శంకర్రావు లీలకు వశమయ్యి—లీల ప్రణయాన్ని—లీల గానే చూడ్డం; కాని తనమనస్సుకి ఒక్కనాడు కని పెట్టలేక పోయినాడు - తను బాధపడ్డట్టుగా ఒక్కనాడు లీలపడలేదు- నాగరిక లక్షణాలతో లీల మెరిపించిందే కాని శంకర్రావు బాధ పరిస్థితి తెలిసాక కాలదన్నింది- తన ఐశ్వర్యాన్ని చూసుకుని శంకర్రావు పరిస్థితి ఎట్లామారుతుందో కూడా చూసుకోకుండా తన మనస్సు మాట బయట పెట్టేసరికి శంకర్రావు మనుష్యులకు అతీతమైన వాడయినాడు- ఆకారణం చేతనే ఇప్పటికీ మళ్ళా ఎవరినీ ప్రేమించలేక పోయింది. రంగస్థలంలోకి తెర పైకి ఎత్తినప్పుడె రావాలికాని ఎత్తబోతుంటె వస్తే పాత్రకి గంపెడంత అఖా

నె త్తినపడి పాత్ర బాధపడాలి. అల్లాగే అవమానంతో రాధ రోజులు గడుపుతుంది.

*   *   *

జనంలోంచి తప్పించుకుని ఎదురుగా కనపడేట్టుగా మండపానికి సరిగ్గా కూచుంటుంది రాధ- స్వాములవారు రోజూమాదిరిగా ఏకదీక్షగా సభ కలియజూచి తల ఆడించి ఒక్కసారి వేషాన్ని అలంకరిస్తారు- పూరుపూరా యిచ్చేబిక్షలు బాగా నడుస్తున్నాయి- ఇంకో నెలరోజులు ఈ వూళ్ళోబస ఏర్పాటుచేశారు- ఆయన కూచోగానే భగవత్ గీతలోని శ్లోకాలు రెండు శిష్యులు గానం చేస్తారు- నిష్కామయోగంలో రెండు ఘట్టాలు గురించి స్వాములవారు పక్క పండితులతో చర్చలు సాగిస్తారు. అయిపోయాక అందరూ దగ్గరగావచ్చి తృణమో పణమో, పండో కాయో ఇచ్చి పాదాలకు నమస్కరిస్తారు- రాధకూడా లైనులో నమస్కారం చెయ్యడానికి నుంచుంటుంది. రాధకు కాళ్లలో వణుకుదడ వస్తాయి చేతులోవుండే నారింజపండు అక్కడపెట్టి వంగి నమస్కారం చేస్తుండగా, దీక్షగా స్వాముల వారు చేతుల్ని చూస్తాడు- ఆ వణకే చేతులు ఆ జాలిమొహాన్ని చూస్తే ఆతనికి ఇవాళ మాట్లాడుదాం అన్న బుద్ధి కృష్ణభగవానుడు కలిగించాడా- అన్నట్టుగా నోరు తెరిచి ''అమ్మాయీ చదువుకొన్నదానిలాగా వున్నావు. ఇంత చిన్నప్పుడే నీకు ఇంత వైరాగ్యం ఎందుకు కలిగిందా- అని అన్నాడు."

మొహం పైకిఎత్తి ఆ జాలికళ్ళతో రాధ- "స్వామీ మీకు తెలియంది లేదు. అన్ని సంగతులూ అర్థంచేసుకుని, మా యింటికి బిక్షకు దయచెయ్యమని నాప్రార్థన అంది."

అందరూఆశ్చర్యం అంతఇంతకాదు. స్వాములవారు ఎంతలో ఇల్లా మారారా- అని ఒకళ్ల మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు.

"సరే రేపు వీలుకాదు ఎల్లుండికూడా వీలుకాదేమో- ఇవాళ ఆదివారం సోమ, మంగళ, బుధ, గురువారం వీలవుతుంది"

"మహాప్రసాదం తమకు ఎప్పుడు వీలవుతే అప్పుడె దయచేసి- మాయిల్లు పావనంచేసి ఈ దాసురాల్ని మీ చరణదాసిగా స్వీకరించమని నాప్రార్థన"

సభఅంతా వీళ్ళయిద్దరిమీదనే దృష్టిగా చూస్తున్నారు-

నమస్కారం అంటూ తిరిగి నమస్కరించి వెళ్ళబోతుండగా ఇంద అంటూ పక్కన గులాబి దండఇచ్చి దీర్ఘసుమంగళీభవ అని దీవిస్తాడు-

రాధ ఇంటికి చేరగానే కూర్చి పయికిపోయి ఈజీ చెయిరులోకూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తూండగా తల్లి కాఫీ కెటిలుతోవచ్చి కుర్చిపక్కన కూచుని కప్పులో కాఫీపోసి అమ్మా తాగవే చల్లారిపోతుంది-

తలమీద చెయ్యిపెట్టుకుని-

"నిజంగా వస్తాడంటావా?" అంది- ఏమిటో

"ఎవరే, అల్లా వున్నావేం?"

"ఏమీ లేదు"

"మాధవ స్వాములవార్ని భిక్షకు పిలిచాను" ని మౌనంగా కూచుంది-

"ఆఁ—ఆయన్నే—అని ఆశ్చర్యపోయింది-

"ఏమన్నాడు అసలే మనం అంటే మండుతున్నాడని అందరూ చెప్పినమాటలు కల్లేనా"

"కల్లో నిజమో. స్వయంగా నేనేవెళ్ళి మీరు మాయింటికి దయచెయ్యమని అడిగాను- అందరూ పిలచినప్పుడు మనం పిలవక పోవడమేమని పిలిచాను"

"సరె సమస్యలన్ని మనింటివద్దె మాట్లాడుదాం" అని పొంగిపోయింది ఆ యిల్లాలు-

కాఫీతాగి కిందకు వంట ప్రయత్నంకోసం వెళ్ళిపోయింది-

మనస్సు మార్చుకున్నాడు గావున తీరావచ్చి ఏం నీతిచెపుతాడో మళ్ళా మామూలు ఉపదేశం చేస్తాడేమో ఈ మూడురోజులు ఎలా గడుస్తాయి. ఏది తోచదు; లేచి అటూఇటూ పచారుచేస్తూ ఇంకో ఏమయినా అడ్డుచెపుతాడా—విరాగిఅయిపోయినాడు. మళ్ళా దారికిరావడం ఇంకో ఎన్ని రోజులో సరిగ్గా మూడు మాసాలైంది- ఈవూరు

వచ్చి రెండు మాసాలనుంచి తప్పక సభకువెళ్ళా ఏకదీక్షగా నాదీక్ష నాకష్టం ఫలించేరోజులు వచ్చాయా? లేదా! ఏమో ఎవరు చెప్పగలరు, అంటూ అస్తమిస్తూన్న సూర్యుడ్ని చూస్తూ ఇంకా మూడు అస్తమానాలకి నానోము ఫలిస్తుందా?

* * *

మాశవ సాములవారు వారింటికి బిక్షకుదయచేస్తారుట అని వూరంతా అంటుకుపోయింది- ఏందో స్వాములారు మాయలమరాటి చేతులోపడ్డట్టుగా పడ్డారోయి- ఇకనే అంటూ కుర్రకారు అనుకోడం మొదలుపెట్టారు-

బుధవారం సాయంత్రంనుంచీ రాధ ఓప్రయత్నాలు చేస్తుంది- శేమ్యాపాయసం చెయ్యమని చెప్పింది- వంటమనుష్యులకోసం కబురుపెట్టింది- పూలు అగరువత్తులు తనె స్వయంగ వెళ్లి కొనుచ్చింది- ఇంటిముందర పెద్ద పందిరివేయించి తోరణాలు కట్టింది విధివిరామంలేకండా ఆరాత్రంతా స్వాములవారు కూచునేందుకు పలహారం తీసుకునేందుకు, విశ్రాంతీ తీసుకునేందుకూ తగిన ఏర్పాటులు అన్ని దాసీ-దాని సహాయంతో తయారుచేసింది తను ఏంచీర కట్టుకోవాలా అన్న సమస్యలోపడి చాలాసేపు మథనపడింది- దీక్ష తీసుకోబోతుంది కాబట్టి సన్యాసిఆశ్రమం పద్ధతిలో కనకాంబరంచీర ఏర్పాటుచేసుకుంది-

తెల్లవారు ఆరుగంటలకే తను స్వయంగా వెళ్లి పల్లకీసహా వచ్చి పందిట్లోదిగి కాళ్ళుగడిగి పయికి తీసుకొచ్చింది.

మేడ అలంకరణా అదీచూసి పలహారానికి తయారయ్యాడు, స్వామి-

జనం శిష్యులు అంతా కాసేపుకూచుని ఎవరియిళ్ళకు వారువెళ్ళారు- సాయంసభకు అంతా రావడానికి-

మధ్యాహ్నం విశ్రాంతి తీసుకునేందుకు తనకి ఏర్పరిచిన గదిలో ఒక్కడే ఏదో రాసుకుంటూ వున్నాడు-

అడుగుల చప్పుడువిని తలెత్తి చూశాడు- తెల్ల టిజరీచీరతో తల ఆరపెట్టుకుంటూ వచ్చి కొంచెం దూరంగా రాధవచ్చి కూచుంది-చూసి తల మామూలు ప్రకారంక్రింద వంచాడు-

"దీక్ష తీసుకునేందుకు సమయమెప్పుడో సెలవ ఇస్తారా"

మౌనం—

"నామీద ఇంకా కరుణరాలేదు ఇంతవరకు వచ్చి శిష్యురాల్ని చేసుకునేందుకు సామికి కృప రాలేదు"

మౌనం—

కలం అక్కడపెట్టి పైకిచూసి చేతులెత్తి భగవాను అన్నాడు-

"తమరు నిర్ణయం చేసుకునేందుకు భగవాను కృపకావాలా"

"ఆ కృష్ణ భగవానుడి కృపలేందే ఏపనీ చెయ్యలేం?"

"ఆ గోపికాలోలుడే ఈ స్వాములవార్ని ఇక్కడ పంపాడనుకుంటాను"

"ఆ.... ."

నామీదమాత్రం కరుణ కలగదు, ఆకృష్ణుడికి కలిగినా ఈ మాధవుడికి కలగదు. ఈ దీనురాలికి తల దాచుకునేందుకు చోటు లేకండా చేస్తావా

మౌనం...

మొహం మారిపోయింది బాధఅంతా కళ్ళలో చూశాడు మాధవుడు. తప్పదా అనుకున్నాడు మనస్సులో ఆపుకోలేక కాళ్ళమీద పడి రాధ! ఇంకా దయలేదా?

"శంకర్—మాసెయ్యి ఈ పాడువృత్తి-యవ్వనంఅంతా బైరాగిగా గడపద్దు రతిరాజువిగా నన్ను కరుణించు, నామాట విను, నాప్రాణాలు నీచేతులో వున్నాయి- తిరస్కరించావా ప్రాణత్యాగంకన్న లేదు మార్గంలేదు-

"కరుణించు శంకర్-అని ఆదీనురాలు కన్నీరు కాలువలు ప్రవహించేట్టుగా ఏడ్చింది

శంకరుమనస్సు కరిగింది.

"లే రాధా ఎప్పటికి ఏదిప్రాప్తమో అది మహాప్రసాదమని స్వీకరించాలి"

రా ఆకాశసౌధాలు నిర్మించుకుని హిమాలయాల్లోను పడదాం రా అని లేవతీశాడు.

తెల్లవారేసరికి జనం ఆ యింటికి విపరీతంగా వచ్చిచూసిపోతున్నారో ఆజనాన్ని చూసినన్నేం చెయ్యమంటూరు అన్నట్టుగా ఆఖాళీయిల్లు దిగాలుగా వచ్చి పొయ్యేవాళ్ళకు సమాధానం యిస్తున్నట్టుగా ఉంది.